క్లుప్తంగా

సీఏవో ప్రసన్నకుమార్‌కు వీడ్కోలు సన్మానం



ప్రసన్నకుమార్ దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న న్యాయమూర్తులు

తిరుపతి లీగల్: రాష్ట్ర ఎర్రచందనం కేసుల విచారణ కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ఎల్.ప్రసన్నకుమార్‌ను న్యాయమూర్తులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక రాష్ట్ర ఎర్రచందనం విచారణ కోర్టులో వీడ్కోలు సన్మాన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎర్రచందనం కేసులు విచారణ ఇన్‌చార్జ్ పదో అదనపు జిల్లా జడ్జి టి.రామచంద్రుడు, స్థానిక ఐదో అదనపు జిల్లా జడ్జి కోర్టు న్యాయమూర్తి జి.అన్వర్ బాషా హాజరయ్యారు. కోర్టు సిబ్బంది తరఫున న్యాయమూర్తులు ప్రసన్నకుమార్ దంపతులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.

ఎస్‌జీఎస్ విద్యార్థులకు ప్రథమ బహుమతి



ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

తిరుపతి సిటీ: ఎస్వీయూ న్యాయశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన న్యాయోత్సవ్–24 సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చూపిన ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయోత్సవ్ సాంస్కృతిక పోటీలలో జానపద నృత్యం విభాగంలో తమ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రెడ్డి ఈశ్వర్, రవితేజ, జయంత్, సెల్వి, ప్రసన్న, వేదవతినిఅధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

నూతన అధ్యక్షుడికి సన్మానం



గోపిచంద్‌ను సన్మానిస్తున్న జ్యోతిప్రకాష్

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన టి.గోపిచంద్‌ను స్థానిక కోర్టు ఆవరణలో శుక్రవారం పలువురు సన్మానించారు. సన్మానించిన వారిలో ఆర్‌ఐటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.జ్యోతి ప్రకాష్, బత్తలబాబు నాయుడు ఉన్నారు.

నూతన ఉపాధ్యక్షుడికి సన్మానం



భవాని శంకర్‌కు సన్మానం

తిరుపతి లీగల్: న్యాయవాదుల సంఘం నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వల్లంశెట్టి భవానీ శంకర్‌ను ఆయన కార్యాలయంలో బీజేపీ నేతలు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు గుండాల గోపినాథ్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రవిప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

హోమ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పో ప్రారంభం



హోమ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ఆర్గనైజర్స్ ఉదయ్‌కుమార్, సిద్ధార్థ్

తిరుపతి కల్చరల్: ఎయిర్ బైపాస్ రోడ్డులోని పీఎల్‌ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఫర్నిచర్, గార్మెంట్స్ అండ్ హోమ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోను శుక్రవారం ఆర్గనైజర్స్ ఉదయ్‌కుమార్, సిద్ధార్థ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోను ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ప్రతి రోజు ఉదయం 10.30 నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని తెలిపారు. అధునాతనమైన ఫర్నిచర్ అండ్ ఫర్నిషింగ్, హోమ్ ఇంటీరియర్ ప్రొడక్ట్స్, కిచెన్ అప్లయిన్సెస్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భారతదేశంలోని వస్తు సామగ్రి మాత్రమే కాకుండా ఇండోనేషియా, ఇటలీ, మలేషియా తదితర దేశాల నుంచి ఫర్నిచర్, ఆటో మొబైల్ ఇంటీరియర్స్, డ్రెస్ మెటీరియల్స్, గృహోపకరణాలు ఈ ఎక్స్‌పోలో ఉన్నాయని తెలిపారు. వివరాలకు 73059 89875, 93611 50255 నెంబర్లలో సంప్రదించాలని తెలియజేశారు.

అభివృద్ధి చేశాడు... ఆశీర్వదించండి



ఎమ్మెల్యే కరుణాకరరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న స్థానిక ప్రజలు



ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి వెంట భారీ ర్యాలీగా ప్రజలు

- కులాలు కాదు సంక్షేమం, అభివృద్ధి చూడండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన

తిరుపతి మంగళం: తిరుపతిలో ఎన్నడూ జరగనంతగా అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కోరారు. తిరుపతి ఎంఆర్‌పల్లిలోని 21, 22వ డివిజన్లలో శుక్రవారం ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, పార్టీ నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాప్‌రెడ్డి, టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్లు ఈశ్వరి, సునీత, వైఎస్సార్ సీపీ నాయకులు పడమటి కుమార్, డిష్ చంద్ర, అనీల్, తిమ్మారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మబ్బు నాదమునిరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన అభివాదం

సీఎం జగనన్న మేలు మరువలేం...



నాలుగన్నరేళ్లల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, చేసిన మేలు జీవితాంతం మరువలేం. నా కుటుంబంలోనే వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు వస్తున్నాయి. నా మనవడు జగన్ చేసిన మేలు గత ఏ ప్రభుత్వంలోనూ జరగలేదు. ఇలాంటి నాయకుడు అధికారంలో ఉంటే మా లాంటి పేదలు సంతోషంగా జీవిస్తారు. మరో 30ఏళ్లపాటు జగనే మాకు సీఎంగా ఉండాలి. వచ్చే ఎన్నికల్లో మా ఓటు ఫ్యాను గుర్తుకే.

– సుందరమ్మ, వృద్ధురాలు ఎంఆర్‌పల్లి

రూ.3 వేలు పెన్షన్‌తో సంతోషంగా జీవిస్తున్నాం...



మాట ఇస్తే చేస్తాడంతే. అది జగనన్న నైజం. అందుకే మాట ప్రకారం రూ.3వేలు పెన్షన్ ఇచ్చి మాలాంటి వికలాంగులతోపాటు వృద్ధులు, వితంతువులు ఎంతో సంతోషంగా జీవిస్తున్నాం. పేదల పాలిట దేవుడు జగనన్న. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక నాయకుడు జగనన్న. చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిపోయిన నాయకుడు జగనన్న. జగనన్ననే తిరిగి సీఎంగా గెలిపించుకుంటాం.

– చాముండేశ్వరి, దివ్యాంగురాలు

బాబు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా ఓడిస్తాం...



ఎన్నికల సమయంలో మాత్రం వచ్చి నోటికి వచ్చిన అబద్ధాలు, మాయమాటలు చెప్పే చంద్రబాబు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా చిత్తుగా ఓడిస్తాం. గత 14 ఏళ్ల పాలనలో చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదు. చంద్రబాబు పాలనంతా దోచుకోవడం, దాచుకోవడం తప్ప పేదల గురించి పట్టించుకున్న దాఖలాలే లేవు. అలాంటి ప్రజాద్రోహి ఎన్నికల్లో వచ్చి ఓట్లు అడిగితే ఎలా వేస్తాం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలు ఎప్పటికీ మరువలేం. ఆయనే మాకు మళ్లీ సీఎం.

– ఎం.ఏకాంబరం, ఎంఆర్‌పల్లి

తిరుపతి అభివృద్ధి ప్రధాత అభినయ్...



తిరుపతి చరిత్రలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేసిన భూమన అభినయ్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడు. గత ఏ ప్రభుత్వంలోనూ ఇంతగా అభివృద్ధి చేయాలన్న ఆలోచన కూడా చేయలేదు. అతి చిన్న వయసులోనే ఇంత పెద్ద స్థాయిలో అభివృద్ధి చేసిన యువనాయకుడు అభినయ్. తిరుపతి నగరంలోని ప్రతి సందులోని సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార దిశగా పరుగులు పెట్టే నాయకుడు అభినయ్‌రెడ్డి. అందుకే రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా భూమన అభినయ్‌రెడ్డినే గెలిపించుకుంటాం. ముక్కు మొహం తెలియని నాయకుడు మాకు వద్దు.

– టి.హరి, ఎంఆర్‌పల్లి

యువత భవిష్యత్తుకు బంగారు బాటలు

- యువత అధికారంలో ఉంటే శరవేగంగా అభివృద్ధి
- వైఎస్సార్ సీపీలో చేరిన యువకులు



వైఎస్సార్ సీపీలో చేరిన యువతకు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు పోయే పరిస్థితి రాకుండా తిరుపతిలోనే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానని తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలో టీడీపీ, జనసేన పార్టీల నుంచి భారీగా యువత వైఎస్సార్ సీపీలో చేరడం, యువతకు తనపై ఉన్న నమ్మకానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో తిరుపతి 9వ డివిజన్‌కు చెందిన టీడీపీ, జనసేన నుంచి భారీగా యువత శుక్రవారం క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆదం సుధాకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ కాసీమ్ (చోటాబాయ్), హేమకుమారి ఆధ్వర్యంలో భారీగా యువత వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి భూమన అభినయ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో జగనన్న, తిరుపతిలో భూమన అభినయ్ అన్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని పార్టీలో యువత అన్నారు. యువత భవిష్యత్తు కోసం వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తిరుపతిలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం అభినయ్‌రెడ్డి ఐటీ కంపెనీలను తీసుకొచ్చేందుకు పడుతున్న తపన గతంలో ఏ నాయకుడూ చేయలేదన్నారు. యువత అంతా జగనన్న, అభినయ్ అన్నకు మద్దతుగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి మెట్రో నగరాలతో పోటీ పడేలా 22 మాస్టర్ ప్లాన్ రోడ్లు, స్లిప్‌వే రోడ్లు, ఫ్రీలెఫ్ట్ రోడ్లు నిర్మించామన్నారు. తిరుపతికి ఐటీ ఇండస్ట్రీ తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. అలాగే తిరుపతిని క్రైమ్ ఫ్రీ సిటీగా మార్చడానికి 4వేల సీసీ కెమెరాలతో ఆధునిక పరిజ్ఞానంతో మార్చేలా ప్రణాళికలు రూపొందించానన్నారు. తిరుపతిని పారిశుధ్యంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించడంతో పాటు జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుబ్బు, పాండు, ఢిల్లీ బాబుతోపాటు భారీగా యువకులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికే రాజ్యాధికారం

- మంగళం సప్తగిరినగర్ పంచాయతీలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అపూర్వ ఆదరణ



చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి సత్కారం

తిరుపతి మంగళం: దేశ రాజకీయ చరిత్రలోనే ఏ నాయకుడు అందించలేనన్ని సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ సారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే తిరిగి రాజ్యాధికారం అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. మంగళంలోని సప్తగిరినగర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం ఆ పంచాయతీ ఇన్‌చార్జ్, ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మేలు, పల్లెల్లో జరిగిన అభివృద్ధి పనులు, జగనన్న సంక్షేమ పథకాలను పంచాయతీ ప్రజలకు హర్షిత్‌రెడ్డి వివరించారు. పంచాయతీలోని ప్రజలు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి హారతులు పట్టి నీరాజనం పలికారు. రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని పంచాయతీ ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, సర్పంచ్ నాగభూషణమ్మ, ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి, రణధీర్‌పురం, తిరుమలనగర్ పంచాయతీ ఇన్‌చార్జ్‌లు లక్ష్మీనారాయణ, గుండ్రాజు శివశంకర్‌రాజు, అధ్యక్షుడు మహ్మద్‌కాసీమ్, ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, వార్డు సభ్యులు దీపశ్రీ, మురుగ, మంజుల, మహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మల్లెల నాగరాజు, మణి, సుధ, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు



ప్రసంగిస్తున్న పాస్టర్ అరుల్ అరుసు

తిరుపతి కల్చరల్: ప్రపంచ మానవాళి పాప విముక్తి కోసం శిలువపై బలియైన క్రీస్తును స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు శుక్రవారం భక్తి ప్రపత్తులతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు. తిరుపతిలోని వెస్ట్ చర్చి, ఈస్ట్ చర్చి, జగన్మాత చర్చి, షెకీనా ప్రార్థనా మందిరాలలో క్రీస్తును కీర్తిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయా చర్చిల్లో పాస్టర్లు సందేశాలు అందజేశారు. ఏసుక్రీస్తు శిలువలో పలికిన ఏడు మాటలు గురించి తెలియజేశారు. షెకీనా చర్చిలో పాస్టర్ అరుల్ అరుసు మాట్లాడుతూ క్రీస్తు తన్ను హింసించే వారిని సైతం క్షమించమని వేడుకోవడం ఆయన నిజమైన దైవత్వ స్వభావాన్ని చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోయల్, శామ్యూల్, చరణ్, చందు, జెర్మియా, మోనికా, సూసన్, జెస్సీ, జాషువా, డాక్టర్ మోష్, దయాలన్, రఘు పాల్గొన్నారు. అలాగే జగన్మాత చర్చి ఆవరణలో ఏసును స్మరిస్తూ ప్రార్థనలు చేశారు.

యోగి మృతికి నివాళి



యోగి మృతదేహానికి నివాళులర్పిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: కొర్లగుంటలోని వైఎస్సార్ సీపీ నాయకుడు యోగి శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి మృతుడి నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. యోగి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అభినయ్‌రెడ్డి వెంట కార్పొరేషన్ కో–ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఇమామ్ సాహెబ్ ఉన్నారు.

ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో సేవా ప్రతిభ కలిగిన వారిని ఉగాది–2024 పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ టీఎస్ఎస్.నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, విద్య, వైద్య, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, కరాటే, ఆధ్యాత్మికం, వ్యవసాయం, ఉపాధి కల్పన, నాటక రంగం, టీవీ, సినీ రంగాలలో సేవలందించే ప్రతిభావంతులు ఉగాది పురస్కారాలకు అర్హులని తెలిపారు. ఏప్రిల్ 7వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ఉగాది పురస్కారాలు ప్రధానోత్సవ సభలో ఉగాది పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వారి సేవలను, ప్రతిభను గురించి తెలియజేసే సర్టిఫికెట్స్, ఫొటోలు, పత్రికల క్లిప్పింగ్స్, గతంలో పొందిన పురస్కారాల సర్టిఫికెట్స్, ఫొటోలు జిరాక్స్ కాపీలతో పాటు 4 పాస్‌పోర్టు సైజు ఫొటోలు దరఖాస్తుకు జత చేసి ఏప్రిల్ 4వ తేదీ లోపు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ, డోర్‌నెం.1–20–164, గోకుల్ నగర్, వెంకటాపురం పోస్టు, తిరుమలగిరి, సికింద్రాబాద్–15 చిరునా మాకు పంపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 95523 47207 నెంబరులో సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో ఏప్రిల్ నెలలో పలు విశేష ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 5, 19, 26వ తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. 4న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడుతారు. ఇదే రోజు శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. 9వ తేదీ ఆలయంలో ఉగాది ఆస్థానం జరుగుతుంది. 12న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారథి స్వామివారు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షిస్తారు. 17వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా సాయంత్రం శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీపట్టాభిరామ స్వామివారు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. 20 నుంచి 22వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం బుగ్గోత్సవం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజ స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. 21న ఉత్తర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 5.30 గంటలకు ఉభయ నాంచారులతో కలిసి శ్రీగోవిందరాజ స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 23న శ్రీగోవిందరాజ స్వామివారి పొన్నకాల్వ ఉత్సవం నిర్వహిస్తారు.

క్లుప్తంగా

హోమ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పో ప్రారంభం


హోమ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ఆర్గనైజర్స్ ఉదయ్‌కుమార్, సిద్ధార్థ్

తిరుపతి కల్చరల్: ఎయిర్ బైపాస్ రోడ్డులోని పీఎల్‌ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఫర్నిచర్, గార్మెంట్స్ అండ్ హోమ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోను శుక్రవారం ఆర్గనైజర్స్ ఉదయ్‌కుమార్, సిద్ధార్థ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోను ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ప్రతి రోజు ఉదయం 10.30 నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని తెలిపారు. అధునాతనమైన ఫర్నిచర్ అండ్ ఫర్నిషింగ్, హోమ్ ఇంటీరియర్ ప్రొడక్ట్స్, కిచెన్ అప్లయిన్సెస్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇండోనేషియా, ఇటలీ, మలేషియా నుంచి ఫర్నిచర్, ఆటో మొబైల్ ఇంటీరియర్స్, డ్రెస్ మెటీరియల్స్, గృహోపకరణాలు ఈ ఎక్స్‌పోలో ఉన్నాయని తెలిపారు. వివరాలకు 73059 89875, 93611 50255 నెంబర్లలో సంప్రదించాలని తెలియజేశారు.

ఇచ్చిన మాట నెరవేర్చిన జగనన్న


ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట: ఇచ్చిన మాట నెరవేర్చిన జగనన్న అంటే ప్రజలకు అమితమైన నమ్మకమని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు మండలం చిట్టెచెర్ల పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరు ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన నవరత్నాలను వివరించారు. పంచాయతీలో చేపట్టిన అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరింత అభివృద్ధి జరగాలన్నా, నవరత్నాలు తిరిగి అమలు కావాలన్నా జగనన్న సీఎం కావాలి... మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యే కావాలని అభ్యర్థించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ప్రజాపాలనను తిరిగి తీసుకురావాలన్నారు. మండలంలోని 13 పంచాయతీల్లో తుడా నిధులతో పలు అభివృద్ధి పనులకు దాదాపు రూ.50 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. చిట్టెచెర్ల పంచాయతీలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, జగనన్న సమావేశ మందిరం, యోగా, ధ్యాన మందిరం, గ్రావెల్ రోడ్లు, ఆర్‌ఓ ప్లాంట్, కర్మక్రియల భవనం, తాగునీటి బోర్లు, పలు అభివృద్ధి పనులకు రూ.3 కోట్లు ఖర్చు చేశామన్నారు. జగనన్న సంక్షేమానికి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధికి ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. జడ్పీటీసీ సభ్యురాలు స్వరూప, చంద్రగిరి మార్కెట్ యార్డు మెంబరు మల్లికార్జునరెడ్డి, సర్పంచులు సీతాపతి, విజయ్‌కుమార్, శుభాస్కర్‌రెడ్డి, పెద్దరెడ్డెప్ప, నారాయణరెడ్డి, మల్లీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయ హుండీ లెక్కింపు

పాకాల: ఆనందగిరి కొండపై వెలసిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 2024 జనవరి 4వ తేదీ నుంచి మార్చి 29వ తేదీ వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను లెక్కించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి పేర్కొన్నారు. ఆలయానికి హుండీ ద్వారా రూ.1,52,091 ఆదాయం వచ్చిందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.యువరాణి, దేవదాయశాఖ తనిఖీదారు ఫణిరాజశయన, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అర్చకులు, పోలీసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌జీఎస్ విద్యార్థులకు ప్రథమ బహుమతి

తిరుపతి సిటీ: ఎస్వీయూ న్యాయశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన న్యాయోత్సవ్–24 సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చూపిన ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయోత్సవ్ సాంస్కృతిక పోటీలలో జానపద నృత్యం విభాగంలో తమ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రెడ్డి ఈశ్వర్, రవితేజ, జయంత్, సెల్వి, ప్రసన్న, వేదవతినిఅధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

నూతన అధ్యక్షుడికి సన్మానం

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన టి.గోపీచంద్‌ను స్థానిక కోర్టు ఆవరణలో శుక్రవారం పలువురు సన్మానించారు. ఆయన్ను సన్మానించిన వారిలో ఆర్‌ఐటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.జ్యోతిప్రకాష్, బత్తలబాబు నాయుడు తదితరులు ఉన్నారు.

మరో ఐదేళ్లు.. సీఎం జగనన్న పాలన


ఆత్మీయ సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ప్రజలు
- పేదవాడి భవిష్యత్తుకు అండగా వైఎస్సార్ సీపీ
- వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆత్మీయ సమావేశం
- తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం: 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ రికార్డు స్థానాల్లో విజయం సాధించి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొనసాగించనున్నట్లు తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. సీఎం జగనన్న పాలనపై ప్రజల్లో ఎనలేని విశ్వాసం నెలకొందని చెప్పారు. శుక్రవారం మండలంలోని నెన్నూరు, ఆర్సీపురం, నెత్తకుప్పం, కుప్పంబాదూరు డివిజన్‌లోని పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ పటిష్టత, బూత్ లెవల్ కమిటీల బలోపేతం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంచి చేసిన ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలుస్తారని వెల్లడించారు. పేదవాడి భవిష్యత్తుకు అండగా వైఎస్సార్ సీపీ భరోసా కల్పిస్తుందని తెలిపారు. మన గ్రామంలో కళ్ల ముందు కనిపించే అభివృద్ధి పనులైన గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, నాడు–నేడుతో పాఠశాలల ఆధునీకరణ, మెరుగైన వైద్యసేవలకు విలేజ్ క్లినిక్‌లు, యోగా, ధ్యాన మందిరాలు, పార్కులు, రచ్చబండలు, సిమెంట్ బెంచీలు, వైఎస్సార్ సమావేశ మందిరాలు వంటివి సీఎం జగనన్న, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హయాంలో వచ్చాయని వివరించారు. అక్కాచెల్లెమ్మలకు ఆర్థిక భరోసా, విద్యార్థులకు విద్యా భరోసా కల్పించారని గుర్తు చేశారు. ఇవన్నీ సీఎం జగనన్న పాలనలో సాధ్యమైనట్లు చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించి సీఎం జగనన్నకు కానుకగా అందిద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రజలు, మహిళలే వైఎస్సార్ సీపీ స్టార్ క్యాంపెయినర్లని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రతి అభిమాని సైన్యంలా పనిచేసి వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తాతిరెడ్డి వెంకటరెడ్డి, బాబుయాదవ్, భాస్కర్‌రెడ్డి, చిట్టిబాబు నాయుడు, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీలు మునీంద్ర యాదవ్, రాజేష్, మండల వైఎస్సార్ సీపీ నాయకులు జ్యోతి, సిద్ధమునిరెడ్డి, భాస్కర్, రాజేంద్ర, బాబు, యశ్వంత్, భాస్కర్‌యాదవ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

వారపు సంత వేలంవాయిదా

పాకాల: మండలంలోని మేజర్ పంచాయతీ అయిన దామలచెరువు, పాకాల పంచాయతీల్లో నివారపుసంతలతోపాటు పలు ఆర్థిక వనరులకు వేలం పాట వాయిదా పడినట్లు ఎంపీడీఓ నాగేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వారపు సంత, ప్రైవేట్ బస్టాండ్, దినసరి మార్కెట్, చింతచెట్లు, కొబ్బరి చెట్లు, జంతు వధశాలలకు తిరుపతి డీపీఓ ఆదేశాల మేరకు మార్చి 30వ తేదీ వేలం జరగాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఈ నెల 16వ తేదీ నుంచి అమలులోకి వచ్చిన కారణంగా వేలంపాటలు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. తిరిగి వేలం నిర్వహించే తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలిపారు.

ఘనంగా ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో భోజనాలు వడ్డిస్తున్న హర్షిత్‌రెడ్డి


హర్షిత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన ముస్లింలు

పాకాల: పకీరుపేటలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం స్థానిక పకీరుపేటకు చేరుకున్న హర్షిత్‌రెడ్డికి స్థానిక నాయకులు గజమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం హర్షిత్‌రెడ్డి చేతుల మీదుగాఇఫ్తార్ విందు అందజేశారు.

వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లింలు....

మండలంలోని ఇరంగారిపల్లి పంచాయతీ పకీరుపేటలో పలువురు ముస్లింలు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన పథకాలు, పేదలకు చేసిన మేలును గుర్తించి, అచంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కులం, మతం, ప్రాంతం, పార్టీ అంటూ తేడా లేకుండా చేసిన మేలును గుర్తించి పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. అంతే కాకుండా రంజాన్ పండగకు ఆయన అందించే రంజాన్ తోఫా, పెళ్లిళ్లకు పెళ్లి కానుక, ఆరోగ్య సంరక్షణకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు, కరోనా వంటి విపత్కర పరిస్థితిలో కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, మందులు, ఆనందయ్య మందు, శానిటైజర్లు వంటివి అందించి ప్రాణాలు కాపాడిన మహనీయుడు ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేమని, ఎమ్మెల్యే లాంటి నాయకుడికి మద్దతుగా ఉండాలని పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. ప్రజలకు సేవ చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అని, ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించుకునే వరకు నిద్రపోమని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో షేక్‌ఫరీద్, పఠాన్‌రసూల్, పఠాన్ షారుక్, షేక్ అబ్దుల్లా, షేక్‌అబ్బాస్, సయ్యద్‌బర్కత్, షేక్‌నస్రీన్, షేక్‌అబిబ్‌బాషాలు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలసి పార్టీలో చేరారు. కార్యక్రమాల్లో కన్వీనర్ నంగా సరేష్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మునీర్, పొలిటికల్ ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గుండ్లూరి సురేష్, కపిలీశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, మాలిక్, గోపి, ఖాదర్‌వల్లీ, చోటా, అబ్దుల్, ఖాదర్, సద్దాం, గుణశేఖర్, శివప్రసాద్, వంశీ, విష్ణు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వాన్ని నిలబెట్టుకుందాం...

- జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి
- రాష్ట్రానికే ఆదర్శంగా చంద్రగిరి అభివృద్ధి
- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకుని మరింత అభివృద్ధికి సహకరిద్దాం
- మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి మంజులా


చెవిరెడ్డి మంజులకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

చంద్రగిరి: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వాన్ని మరింత బలంగా నిలిపేందుకు అందరం చెయ్యి చెయ్యి కలుపుదామని చెవిరెడ్డి మంజుల పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని ముంగిళిపట్టు పంచాయతీ పరిధిలోని పర్యటించారు. ముందుగా ఎం.కొంగరవారిపల్లికి చేరుకున్న ఆమెకు సర్పంచ్ భారతి ఆధ్వర్యంలో మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ముంగిళిపట్టు పంచాయతీలోని ప్రతి గడపకూ తిరుగుతూ జగనన్న ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని వివరించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మేలు వివరిస్తూ.. ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ... కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన చెవిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కరోనాలాంటి కష్టకాలంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం మాకు అండగా నిలిచిందని, ఏ నాయకుడు మా యోగక్షేమాలను ఆలోచించకపోయినా, ఇంటికి పెద్ద దిక్కులాగా ఎమ్మెల్యే చెవిరెడ్డి నిలిచాడన్నారు. రాబోయే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని తీరుతామంటూ స్పష్టం చేశారు.

రూ.978 కోట్లతో అభివృద్ధి

చంద్రగిరి నియోజకవర్గ చరిత్రలో గడిచిన 40 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా నాలుగేళ్ల పాలనలో రూ.978 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశారని చెవిరెడ్డి మంజుల ప్రజలకు వివరించారు. మౌలిక సదుపాయాలు, వాటర్‌ప్లాంట్లు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాలు, మహిళా భవనాలు, రచ్చబండలు, సిమెంటు బెంచీలు, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులు తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత మన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన అడుగు జాడల్లో తుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారన్నారు. దీర్ఘకాలిక సమస్యలను సైతం ప్రత్యేక చొరవ తీసుకుని, జిల్లా అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చేసిన ఘనత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి దక్కిందని తెలిపారు. ప్రజా సేవ చేయడానికి అతి చిన్నవయస్సులో మనముందుకు వచ్చిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిను అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని ఆమె పిలుపునిచ్చారు. మే 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకుని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చంద్రగిరి గెలుపును బహుమతిగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ మస్తాన్, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, నాయకులు దామోదర నాయుడు, మల్లం చంద్రమౌళిరెడ్డి, రెడ్డప్ప, చంద్రశేఖర్, పరంధామ నాయుడు, బాబు నాయుడు, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.


చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి మంజుల

సంక్షేమ సారథికే రాజ్యాధికారం

తిరుపతి మంగళం: దేశ రాజకీయ చరిత్రలోనే ఏ నాయకుడు అందించలేనన్ని సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ సారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే తిరిగి రాజ్యాధికారం అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. మంగళంలోని సప్తగిరినగర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం ఆ పంచాయతీ ఇన్‌చార్జ్, ఉపసర్పంచ్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మేలు, పల్లెల్లో జరిగిన అభివృద్ధి పనులు, జగనన్న సంక్షేమ పథకాలను పంచాయతీ ప్రజలకు హర్షిత్‌రెడ్డి వివరించారు. పంచాయతీలోని ప్రజలు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి హారతులు పట్టి నీరాజనం పలికారు. రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని పంచాయతీ ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు. వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, నాగభూషణమ్మ, అశోక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, గుండ్రాజు శివశంకర్‌రాజు, అధ్యక్షుడు మహ్మద్‌కాసీమ్, మల్లెమొగ్గల ఉమాపతి, దీపశ్రీ, మురుగ, మంజుల, మహేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.


చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి గజమాలలతో సత్కారం

ఉపవాస దీక్షలతో గుడ్ ఫ్రైడే


ప్రార్థనా సందేశం వినిపిస్తున్న సీఎస్ఐ చర్చి పాస్టర్ ప్రేమ్‌కుమార్, శిలువతో ఊరేగింపు చేస్తున్న ఆర్‌సీఎం చర్చి క్రైస్తవులు

పాకాల: ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, క్షమ, దయా గుణాలతో ముందుకు పోవాలని సీఎస్ఐ చర్చి పాస్టర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఏసుక్రీస్తు శిలువ వేయబడిన రోజు సందర్భంగా శుక్రవారం గుడ్‌ఫ్రైడే ఉపవాస దీక్షలు చేపట్టారు. సీఎస్ఐ, ఆర్‌సీఎం, కార్నర్‌స్టోన్, హెబ్రోను, ఆదాం మందిరాలు, శ్రీనివాసపురం, ఇరంగారిపల్లి ప్రార్థనా మందిరాల్లో గుడ్‌ఫ్రైడే ప్రత్యేక ఆరాధనా కార్యక్రమాలు నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువ వేయడానికి ముందుగా పలికిన 7 మాటలపై ప్రత్యేకంగా ప్రసంగాలు చేశారు. ఆ వాక్యాల సారాంశాన్ని వివరించారు. మధ్యాహ్నం పండ్ల రసాలు, మజ్జిగ స్వీకరించి ఉపవాస దీక్షలు విరమించారు. ఆదివారం ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు పాస్టర్లు తెలిపారు. ఆరాధన కార్యక్రమాల్లో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.